శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## వైభవంగా శ్రీలలితారుద్రమహా యజ్ఞం



**సంగం అక్టోబర్ 29 ప్రభాతవార్త** మండల కేంద్రమైన సంగంలోని తిరమనకొండపైన వెలసియున్న శ్రీరాజరాజేశ్వరీదేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి సన్నిధిలో శ్రీ లలితా రుద్రమహాయజ్ఞం రాజరాజేశ్వనాందస్వామి వారు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతు లోకకళ్యాణార్థం కోసం 45 రోజులు పాటు ఈ హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈహోమంలో పాల్గోన్న వారికి ఆరోగ్యం, ఉన్నత పదవులు, నవగ్రహదోష నివారణ, కార్యసిద్ది, వ్యాపారాభివృద్ధి, విద్యా, ఉద్యోగం, అన్యోన్య దాంపత్యం, వివాహం, సంతానం, కలుగుతాయని, శత్రుబాధ నివారణ జరుగుతుందని స్వామి వివరించారు. ఉదయం 10 గంటల నుండి సకలదేవతా యజ్ఞం ప్రారంభం అయి 12 గంటలకు పూర్తిగా అనంతరం అన్నప్రసాద వితరణ జరుగుతుందని స్వామి వివరించారు. భక్తులు ఈకార్యక్రమంలో పాల్గోని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

## కామాక్షితాయి సేవలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబసభ్యులు



**బుచ్చి అక్టోబర్ 29 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోడలు అమమ్మ పుష్పమ్మ, ప్రమీలరెడ్డి రామేందర్‌రెడ్డి, నవలతలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపార్ణుల గిరికృష్ణా వారిని స్వాగతించి వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం అతిథులను సత్కరించి వారికి శేషవస్త్రాలు, తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## ఆర్టీసీ డ్రైవర్ రామ్‌సింగ్‌పై దాడి దృశ్యాలు మనసును కలిచివేసింది



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త** విధి నిర్వహణలో వున్న ఆర్టీసీ డ్రైవర్ రామ్‌సింగ్‌పై దాడి చేసిన దృశ్యాలను చూస్తుంటే మనసు కలిచివేసిందని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఎంతోమంది ప్రజల ప్రాణాలను గమ్య స్థానాలకు చేరుస్తున్న డ్రైవర్ రామ్‌సింగ్ హారన్ కొట్టాడన్న విషయంపై విచక్షణారహితంగా 14 మంది యువకులు అమానుషంగా దాడి చేయడం దారుణమన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఇటువంటి దారుణమైన సామూహిక దాడులు మునుపెన్నడూ జరగలేదన్నారు. ఈ జిల్లాలో పనిచేసిన ఎంతోమంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు వారి పాలనకు వన్నెతెచ్చి ప్రజల చేత ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. అలాంటి ఈ జిల్లాలోని కావలి నియోజకవర్గంలో ఆర్టీసీ డ్రైవర్‌ని కిందపడేసి కాళ్ళతో, చేతులతో దాడి చేయడం బాధాకరమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండేలా దాడి చేసిన వ్యక్తులపై కఠినమైన శిక్షలు పోలీసులు అమలుపరిచి వారి వృత్తికి వన్నెతేవాలన్నారు. పోలీసులు ఏ మాత్రం ఉదాసీన వైఖరి అవలంభిస్తే ప్రజల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలకు పోలీసులు ధైర్యం కల్పించాలన్నారు. గాయపడిన రామ్‌సింగ్‌కు ప్రభుత్వం వైద్య సేవలందించి వారి కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి నేడొక ప్రకటనలో కోరారు.

## ఇడుముడులతో భవానీ స్వాములు కనదుర్గమ్మ చెంతకు



**కలువాయి అక్టోబర్ 29 ప్రభాతవార్త** కలువాయి భవానీ స్వాములు దుర్గామల్లేశ్వర స్వామి మాలాధరణ చేపట్టి దీక్ష అనంతరం విజయవాడలోని ఇందిర కీలాద్రిపై వెలసియున్న శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానంనకు కనకదుర్గమ్మ చెంతకు ఆదివారం పయనం అయ్యారు. 41 రోజులుపాటు దీక్షను చేపట్టి అనంతరం దుర్గమ్మ అమ్మవారికి ఇరుముడిని చెల్లించడం ఆనవాయితీ అని అదే క్రమంలో కలువాయి గ్రామ దేవత కలువాయమ్మ అమ్మవారి సన్నిధిలో మండలంపాటు దీక్షలు పూజలు చేపట్టి ఈకార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీ అని భవానీ స్వాములు తెలిపారు. భవానీస్వాముల ప్రయాణంతో వారి బంధువులు, గ్రామంలోని ప్రజలు పెద్దఎత్తున పాల్గోని వారి ప్రయాణానికి వీడ్కోలు పలికారు.

## మంత్రి కాకాణి, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు పెద్ద అవినీతిపరులు



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు పెద్ద అవినీతిపరులని రానున్న ఎన్నికలలో ఈ ఇద్దరిని ఓడించాలని టిడిపి మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి మన్నెం గోపాలకృష్ణారెడ్డి కళ్యాణమండపంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన ఆదివారం టిడిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోమిరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కాకాణి, ప్రతాప్‌రెడ్డిలపై చెరి నాలుగు మద్యం కేసులు వున్నాయన్నారు. ఇలాంటి వ్యక్తులకు జగన్మోహన్‌రెడ్డి మళ్లీ టికెట్లు ఇచ్చారన్నారు. ఒకాయన మంత్రి, ఇంకొక ఆయనకు రెండో సారి కూడా టికెట్ ఇవ్వడం దౌర్భాగ్యమన్నారు. ఈ రాష్ట్రంలో పనికిమాలిన మంత్రులు, ఎమ్మెల్యేలు వున్నారన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో దగదర్తిలో ఎయిర్‌పోర్టుకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఆ భూమిలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి యథేచ్ఛగా గ్రావెల్ అమ్ముకుంటున్నాడన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ మట్టి, మధ్యాహ్నం లంచ్ ఎర్రమట్టి, రాత్రి బూడిదను దోపిడీ చేస్తున్నాడని దుయ్యబట్టారు. రాత్రి వేళలలో మిషన్లతో దోపిడీ సొమ్మును లెక్కేస్తున్నారని విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా చంద్రబాబునాయుడుని అరెస్ట్ చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎంతో మంది ఉద్యోగాలు సంపాదించుకున్నారన్నారు. హార్డ్‌వేర్‌కు, సాఫ్ట్‌వేర్‌కు తేడా తెలియని మంత్రులు వైసిపి పాలనలో వుండటం దౌర్భాగ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ డిజిటల్ ఇండియా అంటుంటే మన జగన్మోహన్‌రెడ్డి క్యాష్ ఆంధ్రప్రదేశ్ అంటూ అక్రమంగా రకరకాల పద్ధతులతో నగదును దోచుకుంటున్నాడన్నారు. కావలి నియోజకవర్గంలో ఆర్టీసీ డ్రైవర్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, గ్రంధి యానాదిశెట్టి, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, మండవ వెంకట్రావు, పొట్లూరు శ్రీనివాసులు, మన్నవ రవిచంద్ర, బొట్లగుంట శ్రీహరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు దారుణ హత్య



**కందుకూరు, అక్టోబర్29, ప్రభాతవార్త** పట్టణంలోని కేసరి గుంట కాలనీలో నివసిస్తున్న దియా వెంకటేశ్వర్లు(45)ను బండరాయితో కొట్టి దారుణంగా హత్య చేశారు. కొండముడుసుపాలెం వెళ్లే దారిలో ఈ హత్య జరిగింది. గతరాత్రి 8గంటల ప్రాంతంలో వెంకటేశ్వర్లు ఇంటి నుండి బయటకు వెళ్లాడని భార్య విజయలక్ష్మీ పోలీసులకు తెలిపింది. హత్య ప్రదేశంలో మద్యం సేవించిన ఆనవాళ్లు పోలీసులు గుర్తించారు. అక్రమ సంబంధం నేపథ్యంలో హత్య జరిగి ఉంటుందనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ఎ.డిఎస్పీ రామచంద్ర ఘటనాస్థలాన్ని పరిశీలించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఏరియా వైద్యశాలకు తరలించారు.

# ప్రభుత్వ స్థలమా.. వేసేయ్ పాగా..

## గుమ్మలదిబ్బలో తీరు ఇది



**కోవూరు, అక్టోబర్29 ప్రభాతవార్త :** ప్రభుత్వ స్థలం ఖాళీగా కనిపిస్తే వాటిని ఆక్రమించుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టే కార్యక్రమం మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రారంభమైంది. సంబంధిత ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటికి ఫెన్సింగ్ గానీ, బోర్డులు గానీ ఏర్పాటు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వ భవన నిర్మాణాలకు స్థలం దొరకని పరిస్థితి ఏరనపడుతుంది. కోవూరు మండలం గుమ్మలదిబ్బలోని సర్వే నెంబర్ 1206లో ప్రభుత్వానికి సంబంధించిన స్థలాల్లో శనివారం రాత్రి కొంతమంది చోటా నాయకుల సహకారంతో ఆ స్థలాన్ని ఆక్రమించుకుని ఇళ్లు కట్టే ప్రయత్నాన్ని చేపడుతున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో కర్రలతో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టారు. విషయం తెలిసినా ఇటు రెవెన్యూ గానీ, అటు పంచాయతీగానీ మిన్నకుండి పోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. కొంతమంది రెవెన్యూ ఉద్యోగుల సహకారంతోనే ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇళ్ల స్థలాలకు ఇటీవల మంచి డిమాండ్ ఏర్పడడంతో కొంతమంది దళారులు చోటా నాయకుల సహకారం తీసుకుని ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకునే పనిలో పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వ స్థలాలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుంది. తహసీల్దార్ ఎం. పద్మజను వివరణ కోరగా.. ఈ సర్వే నెంబర్‌లో ప్రభుత్వ లేఅవుట్‌కు సంబంధించి ఖాళీగా వదిలిన స్థలం అని ఇది పూర్తిగా పంచాయతీకి సంబంధించినది అని చెప్పారు.

# పోలీసులు విధులు, త్యాగాలపై సమీక్ష

**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 29, ప్రభాతవార్త** పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా నగరంలోని స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు విద్యార్థినీ, విద్యార్థులకు పోలీసుల త్యాగాలపై ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి సమస్య, విపత్కర పరిస్థితులు వచ్చిన మొదట గుర్తు వచ్చేది పోలీసే. పోలీసు విధి నిర్వహణ శ్రమతో కూడుకున్నదని వివరించారు. సమసమాజం కోసం, ప్రజా రక్షణ కొరకు అహర్నిశలు విధి నిర్వహణలో శ్రమించే పోలీసుల త్యాగాలను ఎన్నటికి అందరం గుర్తుంచుకోవాలని తెలిపారు. సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కలిగి ఉంటే తద్వారా పోలీసులపై గౌరవం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 1959 అక్టోబర్ 21న హిమాలయాల్లోని లడక్‌లో జవానులను



బలిగొనడంతో వారి వీర మరణానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం సంస్మరణం దినం జరుపుకుంటున్నామని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన బలిమెల దుర్ఘటన వంటి పలు ఘటనలు మనసును కలిచి వేస్తాయని పేర్కొన్నారు. యువత పోలీసు శాఖ వైపు ఆసక్తి చూపాలని తెలిపారు. తదుపరి పోలీసుల త్యాగాలను తెలియజేసే జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకునే యువతను ఉత్తేజపరిచే వీడియోలను చూపించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ పోలీసుల త్యాగాలను, యువత కష్టపడే మనస్తత్వం, మంచి భావాలను పెంపొందించుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. యువత ప్రేమ పేరుతో మోసపోవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి ఇవ్వద్దని, తల్లిదండ్రులను తప్ప అనామకు లను నమ్మవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు పోలీసులు చేస్తున్న త్యాగాలను గురించి తెలియజేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. నగర డీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలోఅడిషనల్ ఎస్పీ(క్రైమ్) ప్రసాద్, లీగల్ అడ్వైజ ర్, మోటివేషనల్ స్పీకర్ నరసింహారెడ్డి, నారా యణ, కళాశాల ప్రొఫెసర్ శ్రీధర్, రూరల్, ట్రాఫిక్, డీటీసీ డీఎస్పీలు, టౌన్ సీఐలు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ క్రీడాపోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక



**నెల్లూరు, అక్టోబరు29 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ క్రీడాపోటీల్లో పాల్గొనే జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలను ఆదివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగనంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 79మంది క్రడాకారులను రాష్ట్ర పోటీలకు ఎంపిక చేశారు. ఈ క్రీడాకారుల్లో 44మంది వెటరన్ మహిళా క్రీడాకారులు, 35 మంది పురుష క్రీడాకారులు ఉన్నారు. ఈ సందర్భంగా వెంటర్ క్రీడా అసోసియేషన్ అధ్యక్ష్య, కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, బసవయ్యలు మాట్లాడుతు ఈ ఎంపికల్లో ఎంపికైన క్రీడాకారులు డిసెంబరు నెల 9,10 తేదీల్లో ప్రకాశంజిల్లా రామాయపట్నంలో జరిగే 43వ రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ మీట్‌లో పాల్గొనునుంటారన్నారు. జిల్లా పోటీల్లో ప్రతిభ చూపిన వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మార్షల్‌ఆర్ట్స్ పోటీల్లో పాల్గొనే రాష్ట్రజట్టుకు జెడ్పీ చైర్‌పర్సన్ అభినందన



**నెల్లూరు, అక్టోబరు29 ప్రభాతవార్త-విద్య** వచ్చేనెల 6ను ండి 8వ తేదీ వరకు గోవాలో జరుగనున్న జాతీయస్థాయి ఎస్.క్యూ, ఏ.వై.మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర ప్రభుత్వం నుండి శిక్షణ పొందిన 8మంది బాలికలు, 8మంది బాలుర క్రీడాకారులను ఆదివారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అభినందించారు. అలాగే కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్ర జట్టుకు శాప్ ఆధ్వర్యంలో నగరంలో శిక్షణ ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులు జాతీయస్థాయిలో కూడా రాణించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెల్లరాయి తరలింపుపై మైనింగ్ బృందం దాడులు







**సైదాపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త** మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా తెల్లరాయి తరలిస్తున్న వాహనాలపై ఆదివారం తెల్లవారుజామున జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో మైనింగ్ బృందం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా లారీల్లో తెల్లరాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు చేశామని ఈ దాడుల్లో ఎటువంటి బిల్లులు లేని ఐదు టర్బోలారీలను సీజ్ చేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని తెలిపారు. అక్రమ తెల్లరాయి తరలింపుపై గట్టి నిఘా పెట్టడం జరిగిందని, ఎవరైనా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి అక్రమ ఖనిజ సంపదను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఏడీ ఎం.బాలాజీ నాయక్, మైనింగ్ బృందం పాల్గొన్నారు.

**అటవీప్రాంతంలో తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు**

మండలంలో ఉన్న అటవీప్రాంతాల్లో అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తూ ఖనిజ సంపదను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నెల్లూరు రేంజర్ ఎస్.మాల్యాద్రి హెచ్చరించారు. ఆదివారం తెల్లవారు జామున మండలంలో ఉన్న అటవీ ప్రాంతాల్లో అటవీ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ మాల్యాద్రి మాట్లాడుతూ మండల పరిధిలోని చాగణం రిజర్వు ఫారెస్టు పరిధిలోని గులించర్ల గ్రామ సమీపంలో ఉన్న అటవీప్రాంతం నుంచి తెల్లరాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా అటవీశాఖాధికారి ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందని ఈ దాడుల్లో అటవీప్రాంతం నుంచి తెల్లరాయి తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని స్వాధీనపరుచుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో ఎఫ్ఎస్ఓ అమీనయ్య, ఫారెస్టు బీట్ అధికారులు రవిశేఖర్, గిరిజాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం చేయండి

**సీతారామపురం అక్టోబర్ 29 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలకు వైసిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించేందుకు సామాజిక సాధికార బస్సు యాత్ర జరుగుతుందని జడ్పిటిసి సభ్యులు చెరుకుపల్లి రమణా రెడ్డిపేర్కున్నారు. ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి యువనాయకులు మేకపాటి అభినవ్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గంలో జరగబోయే సామాజిక సాధికర బస్సు యాత్ర అదే విధంగా ఉదయగిరిలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మండలం నుండి అత్యధిక సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీలకోసం వైసిపి ప్రభుత్వం ఎన్నోపథకాలు ప్రవేశపెట్టిందని గతంలో టిడిపి ప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అందుకే ఆవర్గాల ప్రజలు గత ఎన్నికలలో చంద్రబాబును చిత్తుగా ఓడించారని అన్నారు.రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతిని ఆకాంక్షిస్తు పనిచేస్తుందని అన్నారు.

# కోర్టు ఫీజు స్టాంప్ విలువ పెంచడం దారుణం

కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని కోర్టులలో సివిల్, క్రిమినల్ మిస్‌లైనర్స్ పిటీషన్లలో అదనంగా 20 రూపాయలు స్టాంప్ అంటించాలని చట్టం చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి సీనియర్ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బందిపడతారన్నారు. ఈ విధానం న్యాయవాదులకు మేలు చేకూరదన్నారు. కేరళ, కర్నాటక, మరి కొన్ని రాష్ట్రాలలో వకాలత్‌పై వేసే వెల్ఫేస్ స్టాంప్ 50 రూపాయలు మాత్రమే వుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వంద రూపాయలు వుందన్నారు. ఈ విధానం దోపిడీ కాక మరేమిటని ఆయన ప్రశ్నించారు.ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఉద్యమాలు తీవ్రతరమవుతాయని పోట్లూరు హెచ్చరికలు చేశారు.

# వెల్ఫేస్ స్టాంప్ రద్దు చేసేంత వరకు విధులు బహిష్కరణ

**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెల్ఫేస్ స్టాంప్ 20 రూపాయలను రద్దు చేసేంత వరకు విధులను బహిష్కరిస్తున్నట్లు కావలి బార్ అసోసియేషన్ జనరల్ కార్యదర్శి జయప్రకాష్ తెలిపారు. కావలి బార్ అసోసియేషన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 30వ తేది నుంచి నవంబరు 3వ తేది వరకు కావలిలో అన్ని కోర్టుల విధుల్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

**ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడిని ఖండించిన న్యాయవాదులు**...ఈ నెల 26వ తేది మద్దూరుపాడు సమీపంలో విజయవాడ డిపో ఆర్టీసీ డ్రైవర్ రామ్‌సింగ్‌పై జరిగిన దాడిని న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితుల తరపున ఏ న్యాయవాది కూడా మద్దతుగా వాదించకూడదని న్యాయవాదులు తీర్మానించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# చిరంజీవి యువత ఆధ్వర్యంలో "నాగబాబు" జన్మదిన వేడుకలు




**నెల్లూరు,అక్టోబరు29 ప్రభాతవార్త-విద్య** అఖిలభారత చిరంజీవి యువత గౌరవాధ్యక్షులు, మెగా బ్రదర్ కొణిదల నాగబాబు జన్మదిన వేడుకలను జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పేద వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి వారి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా యువత జిల్లా అధ్యక్షులు మార్కెట్ సురేష్, రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్ మాట్లాడుతు తమకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉండి ఆదుకునే తమ అభిమాన నటుడు నాగబాబు జన్మదినత్సోవం సందర్భంగా నేడు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నిండు నూరేళ్ల ఆయన సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని కోరారు. యువత నాయకులు కారంపూడి కృష్ణారెడ్డి,మేకల ప్రసాద్‌యాదవ్, గుర్రం కిషోర్‌బాబు, పాల్గొన్నారు.

# గండిపాలెం ఏటిఎంలో దొంగల బీభత్సం



ఉదయగిరి,అక్టోబర్29,ప్రభాతవార్త ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో గల ఇండియా నెం1 ఏటిఎంను గత రాత్రి గుర్తుతెలియని దుండుగులు పగలగొట్టారు.సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దుండగులు ఏటిఎంలోని డబ్బును తీసే విషయంలో విఫల ప్రయత్నం చేశారు,కానీ ఏటిఎంలోని డబ్బు ఎలా తీయాలో తెలియక వదిలేసి వెళ్లిపోయారని ఇది లోకల్‌గా ఉన్న కొంతమంది ఆకతాయి చేష్టలుగా ఉన్నాయని వారు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, తొందరలోనే దొంగలను పట్టుకుంటామని వారు తెలిపారు.

# ఉదయగిరిలో కాపు నాయకులతో జనసేన సమీక్ష



ఉదయగిరి,అక్టోబర్29,ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలో జనసేన పార్టీ పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు కాపు సంక్షేమసేన జిల్లా అధ్యక్షులు సుధామాధవ్,ఉదయగిరి ఇన్‌చార్జి నిమ్మలపల్లి రామ చైతన్య ఆధ్వర్యంలో రాజ్యాధికారం అన్ని వర్గాలకు అందాలని అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన జరగాలని కాపునేస్తం కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.కాపులందరూ పెద్దన్న పాత్ర వహించి అన్ని కులాలను కలుపుకుని పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో ఓటు ఏర్పాటుకు కృషి చేయాలని కిషోర్ ఈ సందర్భంగా కోరారు.జనసేనా పార్టీ అధికారంలోకి వస్తే తప్ప బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరగదని కులాలకు,మతాలకు అతీతంగా పరిపాలన జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధానకార్యదర్శి జి.కిషోర్,ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీధర్,కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి సుధాకర్,కావలి పట్టణ అధ్యక్షులు సాయి.కెఎస్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమంతురావు,జనసేన నాయకులు,వీరమహిళలు,కేఎస్ఎస్ కమిటీ సభ్యులు, కాపు నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక బస్సు యాత్రను జయప్రదం చేయండి



ఉదయగిరి,అక్టోబర్29,ప్రభాతవార్త నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో సోమవారం చేపట్టే సామాజిక సాధికారిక బస్సు యాత్ర జలదంకిలో ఉదయం 10గంటలకు బయలుదేరి మండలకేంద్రమైన ఉదయగిరికి సాయంత్రం 5గంటలకు చేరుకుంటుందని,సాయంత్రం 5గంటలకు హైస్కూల్లో భారీ బహిరంగ సభ జరుగుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జి,సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.ఉదయగిరిలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బిసి సామాజిక వర్గాలకు చేసిన మేలును బట్టి ప్రజలలో విస్తృత స్థాయి అవగాహన కల్పించడానికి బస్సుయాత్ర చేపట్టామని తెలిపారు.సోమవారం సాయంత్రం 5గంటలకు జరిగే భారీ బహిరంగ సభకు అన్ని సామాజిక వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల షాజుద్దీన్,మండల కన్వీనర్ గానుగపంటపల్లి ఓబుల్‌రెడ్డి, ఉదయగిరి వైసీపీ యువ నాయకులు గాజుల షర్ఫుద్దీన్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి 565పై పొంచి వున్న ముప్పు



**సిద్దవరం(రాపూరు),అక్టోబరు29ప్రభాతవార్త** రాపూరు మండలంలోని సిద్దవరం సమీపాన జాతియ రహదారి 565పై పెను ప్రమాదం పోంచి వున్నట్లుమండల ప్రజలు చెపుతున్నారు. సిద్దవరం సమీపంలో వున్న తెలుగుగంగ కాలువ వద్ద జాతియ రహదారిపైరక్షణగా వున్న గోడను ఎదో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో రక్షణ గోడ పడిపోయింది. అయితే రక్షణగోడను నిర్మించాల్సిన జాతియ రహదారి 565 అధికారులు మాత్రం ఆ సంగతే మరిచిపోయారు. దీంతో ఇక్కడ ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువ వున్నాయి. ఇటీవల కాలంలో నెల్లూరు నుండి తిరుపతి, బెంగుళూరు వెళ్ళే వాహనాలు ఈ రహదారి బాగా వుండటంతో పాటు, ట్రాఫిక్ తక్కువగా వుండటంతో ఈ దారి వెంబడే వెలుతున్నారు.అయితే రాత్రి పూట ఈ గోడ దెబ్బతిన్న విషయం కనపడదు దీంతో వేగంగా వచ్చే వాహనాలు తెలుగుగంగ కాలువలోపడిపోయి అవకాశం వుంది. ఇప్పటికైనా తెలుగుగంగ అధికారులు కాని, జాతియ రహదారి అధికారులు కానివెంటనే ఇక్కడ పడిపోయి వున్న రక్షణ గోడను నిర్మించి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి ఆ దిశగా జాతియ రహదారి అధికారులకు ఆదేశాలు జారీ చేసి రక్షణ గోడ నిర్మించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు



రాపూరు,అక్టోబరు29ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులో ఆధివారం బైక్ ఆదుపు తప్పి యువకునికి గాయాలయ్యాయి. వెలుగోనుగ్రామానికి చెందిన ఒక యువకుడు వేగంగా బైక్‌పై వస్తూ సబ్ స్టేషన్ సమీపంలో బైక్ ఆదుపుతప్పి డ్రైనేజి కాలువబండలపై పడిపోయాడు, దీంతో అతనికి ముఖంపై తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్పందించి స్ధానికులు108కు సమాచారం అందించారు. సంఘటనా స్ధలానికి ఎఎస్ఐ వెంకటేశ్వర రావు చేరుకోని క్షత గాత్రుని ప్రధమ చికిత్స నిమిత్తం రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

# మానసిక ఒత్తిడే పక్షవాతానికి మూలం



**నెల్లూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** మానసిక ఒత్తిడి కారణంగానే చిన్నపిల్లల నుంచి పెద్దలకు పక్షవాతానికి గురి అవడానికి ప్రధాన కారణమని నారాయణ ఆసుపత్రి న్యూరాలజీ విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ఎస్ సంపత్‌కుమార్, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండు ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కలిగించేందుకు నారాయణ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో వైద్యులు వాక్ ఎగెనెస్ట్ స్ట్రోక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షవాతాన్ని నియంత్రించాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యాయామం చేయాలన్నారు. మానసిక ఒత్తిడి అశాంతి శారీరక వ్యాయామం లేనివారికి అధికంగా వస్తుందన్నారు. దీనిని రూపుమాపాలంటే ప్రతి ఒక్కరు ప్రశాంత జీవనం, శారీరక వ్యాయామం, నడక, ఆటలు, డ్యాన్సు చేయడం లాంటి శరీరానికి శ్రమ కలిగించేలా పనులు చేయాలన్నారు. దీంతో పక్షవాతం రాకుండా నియంత్రించవచ్చున్నారు. నడకతో గుండెపోటు, నరాల సంబంధిత వ్యాధులకు సైతం అడ్డుకట్టవేయవచ్చున్నారు. పక్షవాత దినోత్సవం సందర్భంగా నారాయణ ఆసుపత్రిలో ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ ర్యాలీలో ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, లైన్స్‌క్లబ్ ప్రతినిధులు, నారాయణ డెంటల్ ఫార్మసీ ఫిజియోథెరపి నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకో

నెల్లూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త-వైద్యం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రీశ్వరిని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, తక్షణమే ఆమెకు బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరిలు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో పోట్లూరి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురంధ్రీశ్వరికి క్షమాపణలు చెప్పకపోతే విజయసాయిరెడ్డి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బహిరంగంగా మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని వారు హెచ్చరించారు. మహిళని చూడకుండా కుసంస్కారంతో ఆమె తాగుతుంతో లేదో నాకు తెలియదు అని మాట్లాడడం, పురంధ్రీశ్వరి చేసిన పనులు బయటపెడితే ఆమె ఏమి చేసుకుంటోదని బ్లాక్ రాజకీయాలు చేస్తే తోలువలిచేస్తామని వారు ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీలను హింసిస్తూ ఆనందిస్తున్న మీరు మనుషులేనాని విమర్శించారు. 2024లో రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని, మీ పార్టీని ఇంటికి పంపించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో చచ్చల్ ప్రసాద్, కట్టా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకి వేసిన సంకెళ్ళు బద్దలు కావాలి




**నెల్లూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నిజం గెలవాలి చంద్రబాబునాయుడుకి వేసిన సంకెళ్ళు బద్ధలు కావాలంటూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, వి రమేష్‌చౌదరి, చేజర్ల మహేష్, భీమినేని మురహరి, బి నరసింహగిరి, నెల్లూరు మురళినాయుడు, పురుషోత్తం యాదవ్, చెక్కా సాయిసునీల్, దావా మల్లి, పిగిలం నరేష్, బ్రహ్మారెడ్డి, నూకరాజు మదన్‌కుమార్‌రెడ్డి, షంషుద్దీన్, అద్దంకి కృష్ణ, శ్యామ్, శ్రీనాథ్, రసూల్, జాఫర్, అనిల్, నరేష్,అశోక్, యానాదిరెడ్డి, కోటిరెడ్డి, సతీష్, కరిముల్లా, అస్లాం, రియాజ్, లక్ష్మిరెడ్డి, ఉప్పు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. 43, 47 డివిజన్లలో చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి, జైల్లో పెట్టించి, జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ హయాత్‌బాబాలు మండిపడ్డారు. ఆదివారం నగరంలోని 43, 47 డివిజన్లలో వారు చంద్రబాబుకు వేసిన సంకెళ్ళు బద్దలు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్‌డెవలప్‌మెంటులో ఎలాంటి అవినీతి చేయకపోయినా చంద్రబాబుని కావాలనే జగన్ జైల్లో పెట్టించాడని ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్ధమైందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ, జగన్‌ని ప్రజలు ఇంటికి పంపించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట భాస్కర్, సరోజనమ్మ, పద్మ, పవిత్ర, క్రిష్ణవేణి, మురళిరెడ్డి, చెంగయ్య, వీరమల్లు చంద్ర, మునిశేఖర్, బొల్లోల చంద్ర, మునికుమార్, సిద్ధకళాచారి, మన్నార్‌స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకి జైల్లో భద్రతపై అనుమానం




**నెల్లూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రతపై అనుమానంగా ఉందని, ఈ విషయమై కేంద్రం వెంటనే కల్పించుకుని ఆయనకు పటిష్టమైన భద్రతను ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని హరనాథపురంలోని వేమిరెడ్డి నివాసంలో ఆయన రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జగన్‌కి కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్షతో జగన్, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు బహిరంగంగానే చంద్రబాబుని చంపేయాలని అని అంటున్నారన్నారు. ఇలాంటి మాటలు మాట్లాడుతున్న వారికి ఏ చట్టాలు వర్తించవాని ప్రశ్నించారు. బాబాయ్‌ని హత్య చేసిన వాళ్ళు బయట తిరుగుతుంటే, ఏ తప్పు చేయని చంద్రబాబు ఎందుకు జైల్లో ఉండాలన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకి న్యాయస్దానాలు ఉన్నాయో లేవో అర్ధం కాని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రికే న్యాయం జరగకపోతే ఇక ప్రజల పరిస్థితి ఏమిటని వేమిరెడ్డి నిలదీశారు. వెంటనే రాష్ట్రపతి కల్పించుకుని చంద్రబాబుకి జెడ్ ప్లస్ భద్రతని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు బహిరంగం సభల్లో నేరుగానే చంద్రబాబుని చంపేస్తామంటూ పోలీసు యంత్రాంగం ఏమి చేస్తోందని వేమిరెడ్డి ప్రశ్నించారు. జగన్, అవినాష్‌రెడ్డి, ఇతర మంత్రులపై కేసులు పెట్టే దమ్ము పోలీసులకు లేదాని అని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే జగన్‌కి తగిన బుద్ధి చెపుతారని పట్టాభిరామిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి హజరత్, సీనియర్ నాయకుడు పఠాన్‌భాష, టీవై పార్లమెంటు ఉపాధ్యక్షుడు పడవల సునీల్, ప్రభుసాయి, వంశీ, మహేష్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి



**వింజమూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడి గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి సంక్షేమం ప్రజలకు వివరించేందుకు చేపడుతున్న సామాజిక సాధికారయాత్రను జయప్రదం చేయాలని ఉదయగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సామాజిక సాధికార బస్సుయాత్రలో వింజమూరు చేరుకొని ముందుగా చెన్నకేశవస్వామి సన్నిధిలో పూజలు నిర్వహించి అక్కడ నుండి పాదయాత్రగా బంగ్లా సెంటర్‌కు చేరుకొని బంగ్లా సెంటర్‌లోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మిని బహిరంగ సభ నిర్వహించ బడుతుందని అన్నారు. కనుక మండల పరిధిలోని వైసిపి కాంగ్రెస్‌పార్టీనాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.ఈకార్యక్రమంలో వైసిపినాయకులు జడ్‌పిటిసి గణపం బాలకృష్ణారెడ్డి,మండల పార్టీకన్వీనర్ రేవునూరు. శ్రీనివాసులురెడ్డి,సీనియర్‌నాయకులు మాజీ కన్వనర్ గువ్వల కృష్ణారెడ్డి,సొసైటీ చైర్మన్ మల్లిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి,సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజరావు,అంకినపల్లి నరసింహారెడ్డి, వైసిపి సీనియర్‌నాయకులు తదితరులున్నారు.

# నరుకూరులో నిజం గెలివాలి కార్యక్రమం



**తోటపల్లిగూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూచనలతో తోటపల్లిగూడూరు మండలం నరుకూరు గ్రామంలో జగనాసుర చీకటి పాలనలో చట్టానికి కళ్లులేవు అనేదానికి గుర్తుగా కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకుని నిజం గెలవాలి అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు అరికాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు టీడీపీ కార్యదర్శి కొణతం రఘుబాబు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు పాకం వెంకయ్య, జనసేన మండల యువత అధ్యక్షులు మద్దినేటి శరత్‌కుమార్, గ్రామ జనసేన అధ్యక్షులు తిరకాల రాజశేఖర్, టీడీపీ బీసీ సెల్ మండల కార్యదర్శి ఆకుల జయకుమార్, బొచ్చు మణి, నాసిన రవీంద్ర, నాసిన విజయకుమార్, కొణతం శ్రీనివాసులు, కొణతం రమేష్, నాసిన అనిల్, కొల్లపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీషర్స్‌ని తలపిస్తున్న జగన్ పాలన



**నెల్లూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన బ్రిటీషర్స్ పాలనను తలపిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్ళకూరు శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. ఆదివారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లోని లెక్చరర్స్ కాలనీలో ఉన్న పెళ్ళకూరు నివాసంలో శ్రీనివాసులురెడ్డి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుని కక్షతో అరెస్టు చేసి జైలుకు పంపారని, ఆ కేసుపై ఇప్పటి రుజువులు చూపించలేకపోయారని, సాక్ష్యాధారాలు ఉంటేనే కదా చూపించగలరని, లేని అవినీతిని ఎక్కడ తేగలరన్నారు. టీడీపీ హయాంలోనే చంద్రబాబు రాష్ట్రాన్ని ఎనలేని అభివృద్ధి చేశాడన్నారు. ప్రజల ఆశీర్వాదంతో 2024లో చంద్రబాబు తిరిగి సీఎం కానున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, నెల్లూరు మురళినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అడుగు ప్రజలకోసం



**ఇందుకూరుపేట, అక్టోబర్29, ప్రభాతవార్త** ప్రతి అడుగు ప్రజల కోసం పాదయాత్రలో భాగంగా 39వ రోజు ఆదివారం మండల పరిధిలోని లేబూరు గ్రామంలో కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దినేష్‌రెడ్డి పాల్గొని పర్యటించారు. ఆయన ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి, రాబోవు తెలుగుదేశం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ యాజమాన్యానికి కావలి రెడ్‌క్రాస్ అభినందనలు




**బిట్రగుంట, అక్టోబరు 29 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి కావలి రెడ్‌క్రాస్ సంస్థ ఆదివారం ప్రత్యేకంగా అభినందించింది. జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా కావలిలో ఏర్పాటైన కార్యక్రమంలో కడనూతల ఆర్ఎస్ఆర్ కళాశాలలో రక్తదాన శిబిరాలు ఎక్కువగా ఏర్పాటు చేసి సహకరించడంపట్ల ఈ కళాశాల కమిటీ చైర్మన్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని, డైరెక్టర్ రాజారెడ్డిని, ప్రిన్సిపాల్ వీరనారాయణరెడ్డిని, ఎవో ఆర్.రమణారెడ్డిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు ఎ.కిరణ్‌కుమార్,వై.కిరణ్‌కుమార్‌లను ప్రత్యేకంగా అభినందించి ఇటువంటి కార్యక్రమాలు, శిబిరాలు నిర్వహించి రక్తదానం పట్ల విద్యార్థులలో అవగాహన పెంపొందించినందుకు వారు ప్రశంసించారు. కావలి రెడ్‌క్రాస్ నుండి కళాశాల తరపున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరనారాయణరెడ్డి ఈ ప్రశంసా పురస్కారాన్ని అందుకున్నారు.

## బ్రెయిన్‌స్టోక్ పై అవగాహన



**వింజమూరు అక్టోబర్ 29 ప్రభాతవార్త** వింజమూరులోని మాశిలామణి వైద్యశాల నందు ఆదివారం బ్రెయిన్ స్టోక్‌పై నెల్లూరు అపోలో వైద్యులు డాక్టర్ వివేకానందరెడ్డితో రోగులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. స్థానిక వైద్యులు మాశిలామణి మాట్లాడుతు గ్రామీణప్రాంతాల వారు రోగాలపైన సరైన అవగాహన లేక నిర్లక్ష్యం చేస్తుంటారని రోగం ఎక్కువై అనేక విధాలుగా నష్టపోతుంటారని అన్నారు. చిన్నపాటి లక్షణాలు కల్పించిన వెంటనే వైద్యులను సంప్రదించి సరైన చికిత్స పొందాలని అన్నారు.అనంతరం అపోలో వైద్యులు డాక్టర్ వివేకానందరెడ్డి మాట్లాడుతు ప్రస్తుత పరిస్థితులలో బ్రెయిన్ స్టోక్ ,పక్షవాతం,బిపి,షుగర్ తదితర వ్యాధులు నిర్లక్ష్యం చేయడం వల్ల వ్యాధి ఎక్కువ అవుతుందని అన్నారు. బ్రెయిన్ స్టోక్ ఈ విధంగా వస్తుందో వివరించారు.గతంలో బ్రెయిన్ స్టోక్ అనే వ్యాధి కేవలం పట్టణ ప్రాంతాలలో ఉండే వారికి వస్తుందన్న అపోహ ఉండేదని కాని నేడు ఆహార అలవాట్లు,వ్యవహారశైలితో ఎక్కువ మందికి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యమంగా మద్యపానం,పొగత్రాగడం,మసాలలు ఎక్కువ తీసుకోవడం వలన తదితర అంశాలు ముఖ్యమంగా ఉన్నాయని యువత కూడా ఇలాంటి వా ్యదులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అనంతరం రోగులను పరిక్షించి మందులు అందజేశారు.

## నేడు సిఆర్‌పాళెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

**బిట్రగుంట, అక్టోబరు 29 ప్రభాతవార్త** బోగోలు మండలం చెన్నారాయునిపాళెం సచివాలయం పరిధిలో ఈ నెల 30న చెన్నారాయునిపాళెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు.

## కావలి రైల్వే స్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం కల్పించాలి

**కావలి రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త** కావలి రైల్వే స్టేషన్లో లిఫ్ట్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుందని వైఎస్ఆర్ రైతు సంఘం నాయకులు మెట్టు మాల్యాద్రి యాదవ్ రైల్వే ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. కావలి రైల్వే స్టేషన్‌లో ఇటీవల నూతనంగా భవనాలు ఏర్పాటు చేసి అన్ని వసతులతో ఆధునీకరించారని తెలిపారు. అలాగే ఫ్లాట్‌ఫారంల ఎత్తు పెంచారని తెలిపారు. అంతేకాకుండా మూడో లైన్ ఏర్పాటు కావడంతో నాలుగు ఫ్లాట్‌ఫారాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ నాలుగు ఫ్లాట్‌ఫారాల మీద ఏదో ఒక రైలు ఆగుతుంటాయని తెలిపారు. ప్రతి నిత్యం వందల కొలది ప్రయాణికులు ఈ స్టేషన్ నుంచి ప్రయాణిస్తుంటారని తెలిపారు. కొత్త ఫ్లాట్‌ఫారం నుండి 4వ నెంబరు ఫ్లాట్‌ఫారం వరకు బ్రిడ్జి సౌకర్యం కల్పించారని తెలిపారు.ఈ బ్రిడ్జి మీద ఎక్కలేక వృద్ధులు, వికలాంగులు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో రైలు పట్టాలు దాటుకొని వెళ్తున్నారని తెలిపారు. దీనివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. దీన్ని దృష్టిలో వుంచుకొని రైల్వే ఉన్నతాధికారులు లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆనెమడుగులో జగనన్న ఇల్లు గృహ ప్రవేశం



**కావలి రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం ఆనెమడుగు గ్రామంలో ఆదివారం జగనన్న ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి పాల్గొని గృహ యజమాని చేత గృహ ప్రవేశం చేయించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గృహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రతి పేద వారికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గృహాలను కట్టిస్తున్నారని తెలిపారు.అందులో భాగంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గంలో వేలాది జగనన్న ఇళ్లు కట్టించి గృహ ప్రవేశాలు చేయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కిలిగుంట శృతి మృతదేహానికి నివాళులర్పించిన మాలేపాటి



**కావలి రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త** కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్ అన్న కుమార్తె అక్కిలిగుంట శృతి అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదివారం శృతి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దావులూరు దేవకుమార్, నాయకులు గొట్టిపాటి రాము, స్వర్ణ మహేష్, గంగినేని వెంకట నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కావలి రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సమీపంలోని డౌన్‌లైన్‌లో వెళ్తున్న రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని కావలి రైల్వే పోలీస్ ఎస్ఐ తెలిపారు. మృ తుని వయసు సుమారు 25-30 సంవత్సరాల మధ్య వుండవచ్చునని తెలిపారు. మృతుడు మెరూన్ కలర్ ఫుల్ హ్యాండ్ టీషర్ట్, ఫ్యాంట్ ధరించి వున్నాడని తెలి పారు. మృతుని వివరాలు తెలిసిన వారు కావలి రైల్వే పోలీసులకు తెలియజేయాలని కోరారు.



## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి




**వరికుంటపాడు,అక్టోబర్ 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలనీ ఎపిటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు డి.బాల కృష్ణ, ఎం.జిలాని భాష లు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఎపిటిఎఫ్ మండల శాఖ నూతన కమీటిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడు గా డి.బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి గా ఎం.జిలాని భాషలు ఎంపిక కాగా ఉపాధ్యక్షులుగా కె.నాగేశ్వరరావు,పి.లాజ ర్,బాలకుమారి,రమే ష్,చలపతి రా వు,గురవయ్య,మధులు ,కార్యదర్శులుగా భాషా మొహిద్దిన్,వెంగళరావు,సుబ్బారావు, మురళికృష్ణ,మాధ వి,జయపాల్,మౌలాలిలు ఎంపికయ్యారు.ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా డి,మాల్యాద్రి వ్యవహరించారు.ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలనీ,12 వ పిఆర్‌సి ని అమలు చేయాలనీ,ప్రతి నెల 1 వ తేదినే తమ జీతాలను చెల్లించాలనీ,పిఎఫ్,ఎపిజిఎల్ఐ,రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు.అలాగే మండలంలో పని చేసే ఉపాధ్యాయ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమములో ఎపిటిఎఫ్ సభ్యులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయండి

**వరికుంటపాడు,అక్టోబర్ 29,ప్రభాతవార్త :** వైకాపా పభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళెందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులు చేపట్టిన సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలనీ వరికుంటపాడు మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు,దుత్తలూరు మండల కన్వీనర్ దొంతిరెడ్డివాసుదేవరెడ్డి లు పిలుపునిచ్చారు.ఈ సామాజిక బస్సు యాత్ర ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి మండలంలో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అయి, సాయంత్రం నాలుగు గంటలకు ఉదయగిరి లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తారనీ కాబట్టి ఆయా మండలాలోని వైకాపా కార్యకర్తలు ,అభిమానులు,నేతలు,మేకపాటి కుటుంబఅభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వారు కొరారు.

## ఇంట్లో చోరి .... నగదు అపహరణ



**వరికుంటపాడు,అక్టోబర్ 29,ప్రభాతవార్త :** గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి కి వేసిన తాళాలు పగులకొట్టి చోరికి పాల్పడిన సంఘటన మండలంలోని విరువూరు లో శనివారం అర్థరాత్రి చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి కరమణారెడ్డి తన ఇంటిలోనే దుకాణాన్ని నిర్వహిస్తుంటారు.అయితే ఆ ఇంటి గేటుకు వేసిన తాళాలను పగులకొట్టి ,ఇంటిలోకి చోరబడిన దుండగులు బీరువాలో ఉన్న లక్ష రూపాయల నగదుతో పాటు,ఆరు రోల్డ్ గోల్డ్ గాజులను అపహరించారు.అలాగే అక్కడే నిద్రిస్తున్న రమణారెడ్డి దిండు క్రింద ఉన్న తాళాలను తీసుకుని,దుకాణం లోకి వెళ్ళి పది వేల రూపాలయను సైతం అపహరించారు.పెట్రోల్ ను సైతం దొంగలించి,వారి వాహనాలకు నింపుకుని,ఆ ఖాళీ సీసాలను అక్కడే వదిలేసి వెళ్ళారు.ఆదివారం ఉదయం గుర్తించిన యజమానులు రమణారెడ్డి,రాధమ్మలు ఆందోళన చెంది స్థానికులకు తెలి పారు. పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వెళ్ళి చోరి జరిగిన తీరును పరిశీలించారు.

## నేడు చేజర్లలో బిజెపి సమావేశం

**చేజర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త** మండల కేంద్రమైన చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో ఉన్న సాయి కళ్యాణ మండపం నందు సోమవారం సాయింత్రం 4 గంటలకు భారతీయ జనతాపార్టీ నాయకులు, బూత్ కమీటిల సమావేశం నిర్వహిస్తున్నట్లు చేజర్ల మండల బిజెపి అద్యక్షులు తెల్లపాటి రామానాయుడు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి జిల్లా బిజెపి అద్యక్షులు వంశీదర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరౌతున్నట్లు తెలియజేశారు. సమావేశానికి బూత్ కమీటి సభ్యులు,శక్తి కేంద్ర ప్రముఖులు బిజెపి సీనియర్‌నాయకులు కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## కావలి డివిజన్ బిసి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**కావలి రూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త** రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య యాదవ్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని వైట్‌హౌస్ సమావేశ మందిరంలో ఆదివారం కావలి డివిజన్ బిసి సంక్షేమ సంఘ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సంఘం అధ్యక్షులుగా వట్టికాళ్ళ సుధీర్‌కుమార్ యాదవ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఉరిటి గోవిందు, ప్రధాన కార్యదర్శిగా చిన్ని ప్రసాదు, ఉపాధ్యక్షులుగా మల్లిబోయిన మధుబాబుయాదవ్, చిరుమామిళ్ళ ప్రసాద్, కార్యదర్శిగా దాసరి లోకేష్, లీగల్ అడ్వైజర్‌గా పోలేపల్లి శ్రీనివాసులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బిసిలకు జనాభా ప్రాతిపదికన జిల్లాకు మూడు సీట్లు కేటాయించాలని కోరారు. డివిజన్ అధ్యక్షులు వట్టికాళ్ళ సుధీర్‌బాబు మాట్లాడుతూ బిసిల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను అందరు సద్వినియోగం చేసుకోవాలి



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి రామిరెడ్డి ఆదిలక్ష్మి తెలిపారు. అందులో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఉచిత వైద్యాన్ని అందిస్తూ ముఖ్యమంత్రి అందరి ప్రశంసలు అందుకుంటున్నారన్నారు. కావలి పట్టణంలోని 34వ వార్డు కలుగోళమ్మపేటలోని మున్సిపల్ హైస్కూలులో 32,33,34,37 వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఆయా వార్డుల వైసిపి నాయకులు, మహిళలు ఆమెకు అపూర్వ స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికలాంగుల్ని, సకలాంగుల్ని పేరుపేరున పలకరించారు. వైద్యులతో ముచ్చటించారు. జగనన్న ఆరోగ్య సురక్షకు మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు పొనుగోటి అనూరాధ, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి కామయ్య, దామిశెట్టి సుధీర్‌నాయుడు, పుల్లా శ్రీనివాసులురెడ్డి,గుర్రం వెంకటేశ్వర్లు(జివి), షమా రహీంబేగం, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

**కోవూరు,అక్టోబర్29 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని 5వ సచివాలయం ప్రాంతంలో ఉన్న లిటిల్ ఏంజల్స్ స్కూల్ ఆవరణలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ మంచి అవకాశాన్ని ఆ సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జనహిత వాత్సల్య ఆశ్రమంలో అన్నదానం



**నెల్లూరు టౌన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని వనంతోపు సెంటర్ జనహిత వాత్సల్య చిన్నారుల వృద్ధుల ఆశ్రమం నందు దివంగత దేవిశెట్టి రామలింగయ్యానాయుడు వర్ధంతిని పురష్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్ధులకు బుక్స్ పంపిణీ చేయడంతో పాటు స్నాక్స్ అందజేశారు. రామలింగయ్య కుమారుడు దేవిశెట్టి ప్రతాప్‌కుమార్, కుమార్తె మాదాసు గంగాధరం, మాజీ ఎమ్మెల్సీ సతీమణి నళిని, గాదిరెడ్డి లక్ష్మీదేవిలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రిటైర్డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జీవీ పుల్లారెడ్డి వారి తండ్రి స్వర్గీయ కోటారెడ్డి వర్ధంతిని పురష్కరించుకుని ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గీతామయి చిన్నారుల వృద్ధుల ఆశ్రమం నందు జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ కే.సునీత అమ్మ జ్ఞాపకార్ధం వర్ధంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను, వారి ఆశయాలకు అనుగుణంగా వర్ధంతి రోజు ఆర్భాటంగా ఫంక్షన్స్, ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేయకుండా అనాధలు, అభాగ్యులు తన అనే వారు లేని వారి ఆకలి తీర్చాలనే దృడసంకల్పంతో ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న దేవిశెట్టి ప్రతాప్‌కుమార్, మాదాసు నళిని, గాదిరెడ్డి లక్ష్మీదేవి, జీవీ పుల్లారెడ్డి, కే.సునీత సేవలను ఏపీజీఎఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు కొనియాడారు. అనంతరం డోనార్స్ అందరిని సేవా టీమ్ నిర్వాహకులు ఆరవ పరిమళ, రాఘవ, విశ్వనాథం, ఆర్.ఇందిర, కోలా రవి, సుప్రియ, ముత్యాల శ్రీనివాసులు, బి.విజయమ్మ, కల్పం శ్రీనివాసులు, జి.కృపావరం ఘనంగా అభినందించారు. మానవ సేవయే మాధవ సేవ గ్రూపు ద్వారా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ఇప్పటి వరకు చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మిగతా వారు వీరిని ఆదర్శంగా తీసుకుని మరింత మంది అనాధల ఆకలి తీర్చాలని విజ్ఞప్తి చేశారు.

## కె.ఎస్.ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నిమ్మలపల్లి



**జలదంకి,అక్టోబర్29,ప్రభాతవార్త:** కాపు సంక్షేమ సేన ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్‌గ నిమ్మలపల్లి రామచైతన్య నియమితులైనారు.స్తానిక నిమ్మలపల్లి నివాసంలో ఆదివారం కె.ఎస్.ఎస్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది.ఈసందర్బంగ రామచైతన్యను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. జనసేనపార్టీకి అన్నివిదాల సహాయ సహకారాలు అందిస్తు పార్టీ అద్యక్షుడు పవన్‌కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలకు కాపుసంఘం పూర్తి మద్దతు పలకాలని నేతలు నిర్ణయించారు.ఆక్రమంలోనే తెలుగుదేశంపార్ట జనసేన పొత్తులో తీసుకునే చర్యల్లో ముఖ్యభూమికపోషించాలని తీర్మానించారు.రాబోయే సాదారణ ఎన్నికల్లో తమవంతు పాత్ర పోషించి రెండు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేయాలని నేతలు పిలుపునిచ్చారు..ఈసమావేశంలో సీనియర్‌నేత నిమ్మలపల్లి శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా జనసేన అధికారప్రతినిది గునకుల కిషోర్, కె.ఎస్.ఎస్ జిల్లా అధ్యక్షుడు సుధామాదవ్,ఆత్మకూరు జనసేన అద్యక్షుడు నలిశెట్టి శ్రీధర్,కావలి జనసేన అధ్యక్షుడు అలహరి సుధాకర్,జిల్లా అధికార ప్రతినిది ప్రసాద్,కావలి కె.ఎస్.ఎస్ అధ్యక్షుడు సాధు శ్రీధర్,కావలి టౌన్ జనసేన ప్రసిడెంట్ పొబ్బసాయి ఆకులవెంకట్,కమతం శ్రీనివాసులు,అన్ని నియోజకవర్గాల కాపు సంక్షేమ సేన మరియు జనసేన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో పార్టీ మరింత బలోపేతం కావాలి




**కోవూరు,అక్టోబర్29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కోవూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కోవూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక వీర సైనికుడిలా తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. అధినేత పవన్‌కళ్యాణ్‌కు మరింత పేరు వచ్చేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరో సమన్వయకర్త గుడి హరికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను గ్రామస్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లేలా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఒకే మాట, ఒకే బాటగా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో మేనిఫెస్టో విడుదల అవుతుందని, వాటిని కూడా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వర్‌బాషా, జిల్లా కార్యదర్శి ఎస్. పవన్‌కుమార్, జిల్లా ఐటీ కోఆర్డినేటర్ శివకృష్ణ, వివిధ మండలాల అధ్యక్షులు షేక్ అల్తాఫ్, శ్రీనాథ్, మాధవ్‌రావు, తన్మయ్, కార్యకర్తలు ఉన్నారు.

## విష్ణు సహస్రనామ పారాయణ భక్తులకు ఘన సన్మానం

**కోవూరు,అక్టోబర్29 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో విష్ణు సహస్రనామ పారాయణాన్ని కడు కమనీయంగా నిర్వహిస్తున్న 40 మంది భక్తులకు ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి పర్యవేక్షణలో శాలువా, పూలమాల, ప్రసాదంతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ పున: ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభించినప్పటి నుంచి ఈ భక్తులు తమకు తోచిన విధంగా ప్రజలకు భక్తిభావం వచ్చేలా దృష్టి సారిస్తున్నారన్నారు. అటువంటి భక్తులను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామి, తదితరులు ఉన్నారు.



## యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి విడనాడాలి



**కోవూరు,అక్టోబర్29 ప్రభాతవార్త :** ఇనమడుగు సెంటర్‌లో హమాలీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళన ఆదివారం నాల్గవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు డీవైఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ అన్ని గోదాముల్లో ఇస్తునన కూలీని ఇమ్మని ఇడిగినా ఇటువంటి న్యాయమైన సమస్యను యాజమాన్యం కాలయాపన చేయడం సరికాదన్నారు. హమాలీ కార్మికులు చేస్తున్న పోరాటానికి తాము పూర్తిగా సంఘీభావం తెలుపుతున్నామన్నారు. సామరస్యంగా సమస్య పరిష్కారానికి కార్మికులు ప్రయత్నిస్తుంటే యాజమాన్యం మాత్రం సమస్యను జటిలం చేసే విధంగా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నేతలు దామోదర్‌రెడ్డి, సీపీఎం నగర కార్యదర్శి శ్రీనివాసులు, మండల కార్యదర్శి శేషయ్య, నేతలు చాన్‌బాషా, జగదీష్, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ఒకరి రక్తంతో మూడు ప్రాణాలను కాపాడవచ్చు



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త** ఒకరు ఇచ్చిన రక్తంతో మూడు ప్రాణాల్ని కాపాడవచ్చునని, ఒక రక్తదాన శిబిరం నిర్వహణ ద్వారా వందలాది ప్రాణాలకు భరోసా కల్పించవచ్చునని రెడ్‌క్రాస్ రక్త కేంద్రాల రాష్ట్ర సమన్వయ అధికారి బి.వి.ఎస్.కుమార్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో జాతీయ రక్తదాన దినోత్సవాల సందర్భంగా ఆదివారం రక్తదాన ప్రేరేపకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సేవలు రాష్ట్రంలోని పలు నగరాలకు ధీటుగా వున్నాయని ఆయన ప్రశంసించారు. ఇటీవల కాలంలో టీం సేవియర్స్ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి రాష్ట్రంలో మంచి గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో,రెడ్‌క్రాస్ అధ్యక్షులు వి.కె.శీనానాయక్ మాట్లాడుతూ రక్త సేకరణ, విపత్తు నిర్వహణలో రెడ్‌క్రాస్ కావలి శాఖ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. కావలి రెడ్‌క్రాస్ సేవలను బాగా విస్తరింపజేస్తామన్నారు. కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో రక్త కేంద్రాన్ని ఆధునీకరించామన్నారు. ఈ కార్యక్రమానికి కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీం సేవియర్స్, అభయం, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్టీసీ, రెవెన్యూ శాఖలు, పలు విద్యాసంస్థల నిర్వాహకులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, తహాశీల్దార్ మాధవరెడ్డి, ఆర్టీసీ డియం రాపూరు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాస కిరణ్, రెడ్‌క్రాస్ జిల్లా ఉపాధ్యక్షులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు, కావలి ట్రజరర్, ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ బాధ్యులు కలికి శ్రీహరిరెడ్డి, దగదర్తి ఎంపిపి తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు, ప్రణీత్, అభయం శ్రీవాణి, యం.వి.సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరులకు సరైన నివాళి రక్తదానమే



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు రక్తదానమే సరైన నివాళి అని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. ఆదివారం కావలి రెడ్‌క్రాస్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కావలి ఆర్డీవో శీనానాయక్ ప్రారంభించి రక్తదానం చేసి మాటాడారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి తోటి వారి ప్రాణాలను కాపాడాలన్నారు. యువకులు రక్తదాన ఉద్యమాన్ని భుజస్కందాలపై వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉద్యోగులతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రక్తదానం చేశారు. ఒకటవ పట్టణ సిఐ శ్రీనివాసరావు, రెండవ పట్టణ సిఐ సుధాకర్, రెడ్‌క్రాస్ బాధ్యులు పాల్గొన్నారు.

## మారితే మీ బతుకులు బాగు పడతాయి



**కోవూరు,అక్టోబర్29 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అనుమానితులుగా, రౌడీలుగా, కేడీలుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా మారాలని, లేనిపక్షంలో మీ జీవితాలు అంధకారంగా మారుతాయని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పేర్కొన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రౌడీమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటికైనా వారు తాము చేసిన తప్పు తెలుసుకుని తమ తీరు మార్చుకుని సత్ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు.

## జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,అక్టోబర్29 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని పాడి ఔత్సాహిక రైతులు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ అందజేస్తున్న సబ్సిడీ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య పేర్కొన్నారు. స్థానిక శాంతి నగర్‌లో ఉన్న కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా గ్రామీణస్థాయిలో పశు పోషణ ద్వారా ఆర్థిక పురోగతి కొరకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ నిధులతో ఔత్సాహిక రైతులను ప్రోత్సహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకంలో గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం వంటి పథకాలపై దృష్టి సారిస్తే 50 శాతం సబ్సిడీతో వారికి మంజూరవుతాయన్నారు. 100 గొర్రెలు గానీ, మేకలు గానీ, ఐదు పొట్టేళ్ల గానీ ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసుకుంటే వాటికి 10 లక్షల వరకు రాయితీ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా 200 గొర్రెలు గానీ, మేకలు గానీ 10 పొట్టేళ్లు గానీ యూనిట్‌గా చేసుకుంటే గరిష్టంగా 20 లక్షల మేర రాయితీ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. 500 గొర్రెలుగానీ, మేకలు గానీ , 25 పొట్టేళ్లతో యూనిట్‌గా ఏర్పాటు చేసుకుంటే ప్రాజెక్టు విలువలో 50 లక్షల వరకు రాయితీ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని పశు పోషకులు, రైతు ఉత్పాదక సంస్థలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## డాక్టరేట్ అందుకున్న ఉపాధ్యాయులు చీదరాల చెన్నయ్య



**బుచ్చి అక్టోబర్ 29 ప్రభాతవార్త** ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పాండిచ్చేరిలోని శెన్‌బాగహోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్ నందు స్వచ్ఛంద సేవకులకు గౌరవ డాక్టరేట్ ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి లోని కట్టుబడిపాళెంకి చెందిన ఉపాధ్యాయులు సమాజసేవకులు చీదరాల చెన్నయ్య చేసు ్తన్న సేవలు గుర్తించి సోషల్ సర్వీసులో పాండిచ్చేరి కేంద్రకారాగారం జైలు సూపరెండెంట్ వి.బాస్కరన్ చేతుల మీదుగా గౌరవడాక్టరేట్ అందుకున్నారు.ఈ సందర్భంగా చీదరాల చెన్నయ్య మాట్లాడుతు ఈ అవార్డుతో సమాజం పట్ల నాపైన ఇంకా బాధ్యత పెరిగిం దని అన్నారు.ఈకార్యక్రమంలో కన్నడ ఫిల్మ్‌డైరక్టర్,రైటర్ డాక్టర్ గుణవంతమంజు, సేంద్రియ వ్యవసాయ మోటివేటర్ స్పీకర్ సి .రాజేం ద్రన్,రచయిత మురళీమోహన్‌రాజు, ప్రముఖులు టి .శితలదేవి, పి బాలగంగాదరన్, రాజా వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో జనసేన ప్రభంజనం ఖాయం



**నెల్లూరు,అక్టోబరు29 ప్రభాతవార్త-విద్య** రానున్న ఎన్నికల్లో జనసేన ప్రభంజనం ఖాయమని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. జనంకోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలోని స్థానిక బాలాజీనగర్ అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు ప్రభుత్వ వైఫల్యాలను ఇంటి ఇంటికి తెలిపేందుకే ఈ జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి పోయారని, అన్నీ వర్గాల, మతాల, కులాల వారు రాక్షస పాలనను చవి చూస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా కు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థిని నెలూరులో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలకు, నిర్ణయాలకు తాను కట్టుబడి ఉన్నామన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అలాగే పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుందరరామిరెడ్డి, షేక్.ఆలియా, సురేష్ ఏగి, కంతర్,కరీం, పవన్, శ్రీకాంత్, హరికృష్ణ, అజయ్, సాయిబాబా, కిషోర్, అలేఖ్, శ్రీనివాస్, షారు, రమేష్, సాయి, మని, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## 24లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం పార్టీనే



**కలిగిరి, అక్టోబర్29, ప్రభాతవార్త;** వైసిపి ఎన్ని అక్రమాలు చేసినా 2024లో అధికారంలోకి వచ్చేది తెలుగు దేశం పార్టీనేనని టిడిపి జాతీయ ప్రదాన కార్యదర్సి బీదా రవిచంద్ర తెలిపారు. ఆదివారం కలిగిరి టిడిపి కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గ విసృతస్తాయి సమావేశం జరిగింది.టిడిపి ఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు అద్యక్షతన జరిగిన ఈసమావేశానికి నియోజకవర్గంలోని 8మండలాలనుండి నాయకులు, కార్యకర్తలు క్లష్టర్, బూత్ లెవల్‌కమిటీలు పాల్గొన్నారు. ఈసందర్బంగా జరిగిన కార్యక్రమంలో బీదా రవిచంద్ర మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న వేళ చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ. వైసిపిపై ప్రజల తిరుగుబాటు తట్టుకోలేక బాబును అక్రమంగా అరెస్‌చేసి జైల్లో పెట్టడం జరిగిందన్నారు.దీనితో వచ్చే ఎన్నికల్లో ఈవిదంగా నైనా గెలవచ్చని ఊహించుకుంటున్న జగన్ ప్రభుత్వానికి ప్రజలు 24లో తగిన గుణ పాఠవ చెబుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు శిద్ధంగా ఉన్నారనీ పర్టీనాయకులు కూడా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నారాబువనేశ్వరమ్మ నిజం గెలవాలి పేరుతో ప్రజల్లోకి వెళ్లడంతో ప్రజలు అపూర్వ స్పందనతో సభలకు పోటెత్తుతున్నారన్నారు.పోలిట్ బ్యూరోసబ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 30నుండి ఓటర్ల జాబితా విడుదల కానునందున జాబితా పట్ల మన వాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోఏఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో బొల్లినేని వెంకట రామారావును అత్యదిక మెజార్టీతో గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ శాసన సబ్యులు కంభం విజయ రామిరెడ్డి, మాజీ జడ్పీచైర్మన్ చెంచల బాబు యాదవ్, పరిశీలకులు వికాస్ క్రిష్ణ, కలిగిరి మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం క్రిష్టారెడ్డి,వెంగపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో భారీ చేరికలు



**కలిగిరి, అక్టోబర్29, ప్రభాతవార్త;** రాబోయే 2024లో ఉదయగిరి కోటపై తెలుగుదేశంపార్టీ జండా ఎగురవేయాలనే పట్టుదలతో టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు పావులుకలుపుతూ తనదైన శైలిలో ఇతరపార్టీనాయకులను టిడిపిలోకి తీసుకు వస్తున్నారు.దీనికోసం ఒక్క అడుగు తగ్గినా సరా తన భలం పెంచుకోవడంలో ఇప్పటివరకూ అందని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కలిగిరి పట్టణ అద్యక్షులుగా ఉన్న మాజీ మండల ఉపాధ్యక్షులు కాపు సామాజిక వర్గానికి చెందిన కొండపల్లి వెంకట రామారావు ఇప్పటివరకూ వైసిపిలో ఉండగా ఇటీవల వెంకట్రావును కలిసి పార్టీలోకి ఆహ్వానించడం వెంకట్రావుతోపాటు తన అనుచరవర్గంతో టిడిప కండువాకప్పుకోవడంచకచకా జరిగిపోయాయి.అంతేగాక నియోజకవర్గంలో తనదైన శైలిలో వ్యవహరిస్తూ ఇతరులను పార్టీలోకచేర్చుకుంటున్నారు. ఇటీవల కాలంలో కలిగిరిలో బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన బండారు మల్లికార్జున ఇంటికి వెళ్లి పార్టీలోకి రావాలంటూ ఆహ్వానించడంతోఆదివారం కలిగిరి క్యాంపుకార్యాలయంలో మల్లికార్జునతోపాటు మరో 200మందితో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటివరకూ ఉదయగిరి నియోజకవర్గంలో అత్యదిక చేరికలు టిడిపిలో చేరినట్లు బొల్లినేని ప్రకటించారు.24లో వచ్చేది టిడిపినేనని గెలిసేది మేమేనంటూ ఆనందం వ్యక్త పరిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజం గెలవాలి.. బాబు బయటకు రావాలి



**కలిగిరి, అక్టోబర్29, ప్రభాతవార్త;** నిజం గెలవాలి, బాబు బయటకు రావాలి అంటూ తెలుగుదేవం నాయకులు కళ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు. ఆదివారం కలిగిరిలోని టిడిపి కార్యాలయంలో ఉదయగిరి టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆద్వర్యంలో నిజం గెలవాలి అనేకార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా కళ్లకు గంతలు కట్టుకొని నిజం గెలవాలంటూ తప నిరసనసు తెలియ జేశారు.ఈ సందర్బంగా బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా చంద్రబాబు నాయుడును అరెస్ట్‌చేసిరాజమండ్రి సెంట్రలన జైల్లో వైసిపి ప్రభుత్వం బందించిందన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎక్కడా అక్రమాలు జరిగినట్టు ఆదారాలు లేకపోయినా బాబును ఇబ్బందులు పెట్టేందుకు అనేక ఆరోపనలు చేస్తున్నారు. దీన్ని ప్రజలకు వివరించేందుకు చంద్రబాబు సతీమణి నారా బువనేశ్వరి నిజం గెలవాలి అనే పేరుతో కార్యక్రమాన్ని మొదలు పెట్టారన్నారు. ఆయాత్రకు సంఘీబావంగా తామంతా కళ్లకు గంతలు కట్టి తమ నిరసన తెలియ జేస్తున్నామన్నారు.

## నేడు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

**కలువాయి అక్టోబర్ 29 ప్రభాతవార్త** కలువాయిలోని శ్రీకలువాయమ్మ దేవస్థానం ఆలయం వద్ద నేడు ధర్మప్రచార వారోత్సవాలలో భాగంగా పెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి సహకారంతో ఈకార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఉదయం 9 గంటలకు స్వామి అమ్మవార్లతో ధర్మ ప్రచార రథయాత్రను ఆలయ అర్చకులు గ్రామంలో వీధుల నందు పూజలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా సాయింత్రం 6 గంటలకు కళ్యాణ మహోత్సవం పురాణ ప్రవచనంలతోపాటు అన్నమాచార్య కీర్తనలను నిర్వహించునున్నుట్లు తెలిపారు.మండలకేంద్రమైన కలువాయిలో నిర్వహించే ఈకార్యక్రమాలకు భక్తులు పాల్గొని కార్యక్రమాలను తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఏపికి జగన్‌వద్దు- పవన్‌కావాలి



**కలువాయి అక్టోబర్ 29 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌కి జగన్ అవసరం లేదని ఏపికి పవన్‌కావాలంటు కలువా యిలోని స్థానిక బస్టాండ్‌సెంటర్ నందు జనసేన నెల్లూరు జిల్లా ప్రధానకార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో మండల జనసేననాయకులు,జనసేన కార్యకర్తలు నినాదాలు చేశారు. వైసిపి నాయకులు చేసే ఏపికి జగన్ అవసరం ఉందనే కార్యక్రమానికి కౌంటర్‌గా ఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలి పారు.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ప్రజలకు నేరవేరుస్తానన్న మాటలను గాలికి వదిలి వేశారని వెంకటేశ్వర్లుతెలిపారు.రాష్ట్రంలో రౌడి రాజ్యం ఏలుతుందని ఇసుకమాఫీయా,మైనింగ్ మాఫీయా,మద్యం మాఫీయా తదితర అంశాలపై తీవ్రస్థాయిలో విమర్శించారు .అదేవిధంగా ఉద్యోగస్తులకు జీ తాలు ఇవ్వలేని పరిస్థితులలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. నాయకులు వెంక టపతి,రామకిషోర్, శ్రీరాం మనోహర్,రాజేష్, పాల్గోన్నారు.

## చంద్రబాబుని కుట్రపూరితంగానే జగన్ జైల్లో పెట్టించాడు



**నెల్లూరు అక్టోబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కుట్రపూరితంగానే జగన్ జైల్లో పెట్టించాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 16వ డివిజన్లో నారాయణ, శ్రీనివాసులురెడ్డిలు రాష్ట్ర ఆదేశాల మేరకు చంద్రబాబుకి వేసిన సంకెళ్ళు బద్ధలు కావాలనే కార్యక్రమాన్ని చేపట్టి కళ్ళకు గంతలు కట్టుకుని జగన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎక్కడ తాము ఓడిపోతామనే భయంతోనే జగన్ ఇంత దురాగతానికి ఒడిగట్టారన్నారు. 14నెలలు జైల్లో చిప్పకూడు తిన్న జగన్‌కి త్వరలోనే మరోసారి చిప్పకూడు తినిపిస్తామన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యర్థులతో పనిలేదు...'దేశం' విజయం కోసమే పాటుపడాలి



**కావలి, అక్టోబరు 29 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులతో పనిలేదని, పార్టీ విజయం కోసమే కార్యకర్తలు, నాయకులు పాటుపడాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. కావలి మన్నెం గోపాలకృష్ణారెడ్డి కళ్యాణమండపంలో కావలి టిడిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి ఎవరన్న విషయంపై కార్యకర్తలు, నాయకులు కాలం వృధా చేయవద్దని, ఏ అభ్యర్థి వచ్చినా దేశం విజయం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాలేపాటి సుబ్బానాయుడు, తాను, తన భార్య ఎవరు పోటీ చేసినా ఒకటేనని, మాకన్నా మాలేపాటికి టికెట్ ఇస్తే మాకు సంతోషమన్నారు. కావలి వైసిపిలో కూడా ఆదాల ప్రభాకర్‌రెడ్డి అల్లుడు, ఇప్పుడు కారులో వస్తుంటే కావలి వైసిపి అభ్యర్థిగా ఓ మహిళ పోటీ చేస్తుందన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. కావలి నియోజకవర్గంలో సమిష్టిగా తెలుగుదేశం పార్టీ విజయం కోసం పనిచేయాలన్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పాలనలో కాంట్రాక్టర్లు వైసిపి నేతలు అని ఆయన గుర్తు చేశారు. కావలి తుమ్మలపెంట రోడ్డు బీద రవిచంద్ర వల్ల ఆగిదని కావలి ఎమ్మెల్యే చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. టిడిపి పాలనలో కావలి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పెట్టుకొని పనిచేశారన్నారు. వైసిపి నాలుగున్నరేళ్ళ పాలనలో టిడిపి వేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం, టిడిపి నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. కావలిలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అమృత పథకం పైలాన్‌ను ఈ ఎమ్మెల్యే సారధ్యంలో పగులగొడితే ఎటువంటి కేసులు నమోదు కాలేదన్నారు. వైసిపి పాలనలో రోడ్లు వేయలేని దుస్థితి దాపురించిందన్నారు. వైసిపి పాలన నాలుగున్నరేళ్లు అయిపోతున్నా టిడిపి ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు. కావలి నియోజకవర్గంలో 1983,1999లో భారీ మెజార్టీ వచ్చిందన్నారు. ఎంత అభివృద్ధి చేసినా ఇక్కడ వున్న లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. కావలి నియోజకవర్గంలో సమిష్టిగా అందరు పనిచేసి టిడిపి బావుటాను ఎగురవేయాలన్నారు. బీద మస్తాన్‌రావు పార్టీ మారడంతో బలం వచ్చిందని ఊహిస్తున్నారని ఎద్దేవ చేశారు. ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు టాటా, బిర్లా, అంబాని, ఆదాని నలుగురు వున్నారన్నారు. ఈ నలుగురు కావలి నియోజకవర్గానికి సంబంధించిన వారన్నారు. వైసిపిని ఓడించేందుకు ఈ నియోజకవర్గ ప్రజలు సిద్దంగా వున్నారన్నారు. అందుచేత కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్, బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ, ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టి అవగాహన కల్పించాలన్నారు. వైసిపి అవినీతిని ప్రజలకు వివరించాలన్నారు. కొత్త ఓటర్లను చేర్చడంలో, ఓటర్లను తీసివేసే విషయంలో మెళుకువులు పాటించాలన్నారు. జగన్ సైకో అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు. నిజం గెలవాలి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు కళ్ళకు గంతలు కట్టుకొని నిజం గెలవాలని గట్టిగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా వాసవిక్లబ్ నెల్లూరుసిటీ సభ్యుల ప్రమాణస్వీకారం



**నెల్లూరు,అక్టోబరు29 ప్రభాతవార్త-విద్య** ఆదివారం రాత్రి నగరంలోని పప్పులవీధి పాండురంగ అన్నదాన సమాజంలో వాసవిక్లబ్ నెల్లూరు సిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు, నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, వాసవి ఇంటర్నేషనల్ కార్యవర్గం సిద్ద సూర్యప్రకాష్‌రాఉవ, కొనిజేటి వెంకటసురేష్‌బాబు, ఉమా అన్నపూర్ణ, పేర్ల సత్యనారాయణ, చేబ్రోలు సురేష్‌లు పాల్గొని నూతన సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని గావించారు. ఈ సందర్భంగా నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాద్ మాట్లాడుతు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అనుభంద సంస్థగా వాసవిక్లబ్ నెల్లూరు సిటీని ఏర్పాటుచేయటం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ పేదల అభ్యున్నతికి పాల్పడుతున్న వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ లాగానే వాసవిక్లబ్ నెల్లూరు సిటి కూడా ఉత్తమ సేవలు అందించాలని కోరారు. 18మంది సభ్యులతో ఈ వాసవిక్లబ్ నెల్లూరు సిటీ ఏర్పాటుకావటం గర్వకారణమన్నారు. అనంతరం నూతనంతగా ఎంపికైన వాసవిక్లబ్ నెల్లూరు సిటీ అధ్యక్ష కార్యదర్శులు చలువాది నాగేశ్వరరావు, పాదర్తి బాలాజీలు మాట్లాడుతు సభ్యులందరిలో స్నేహం, నాయత్వ లక్షణాలను పెంపొందించటం, సామాజికసేవా కార్యక్రమాలు చేయ్యాలనే ఉద్దేశ్యంతో తామీ క్లబ్‌ను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. సాధ్యమైనంత ఎక్కువగా పేదలకు సాహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ నూతన కార్యవర్గంలో తమతోపాటూ కోశాధికారిగా పబ్బిశెట్టి నందకిషోర్, ప్రోగ్రాం ఛైర్మన్‌గా చలువాది వెంకటేశ్వర్లులతో పాటూ మరో 14మంది సభ్యులు ఎంపిక అయ్యారన్నారు. తమను ఆశీర్వదించేందుకు వచ్చిన అందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. సభ్యులు వేమూరుగిరీష్‌కుమార్, మెంటా వెంకట కిరణ్‌కుమార్, సుంకు మోహన్‌సాయి, కారంశెట్టి రాజేష్, పరిటా పాండు రంగ, పాదర్తి బాలసుబ్రమణ్యం, రవ్వవెంకటరమేష్‌బాబు, దేవిసాయిరామ్, పువాడి వెంకటేశ్వరరావు, బైసాని జ్యోతి ప్రసాద్, కొండపల్లి రమేష్ పేపర్ల వెంకట సత్యనారాయణ, చలువాది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.